# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



***30 - తప్పిపోయిన గొర్రె***

(The Lost Sheep)

సమర్పించినవారు

## బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

### *30 - తప్పిపోయిన గొఱ్ఱె*

(The Lost Sheep)



## *30 - తప్పిపోయిన గొఱ్ఱె* (The Lost Sheep)

*లూకా 15:3-7*

దేవుడు మనలను కాపాడు విధానమును గురించి మరియు తనను గురించి ప్రాముఖ్యమైన సత్యములను బోధింపవలసి వచ్చినప్పుడు అప్పుడప్పుడు ఆయన అనుదిన జీవితములో జరుగు కథలను చెప్పెడివాడు. యేసు పాపులను క్షమించుచు, వారితో కలసి భోజనము చేయుచున్నాడనే కారణముచే యేసు శత్రువులు ఆయన మీద నేరము మోపిరి.

యేసు తాను పాపులను ఎంతగా ప్రేమిస్తున్నాడో మరియు వారిని తన యొద్దకు రమ్మని ఏవిధంగా ఆహ్వానిస్తున్నాడో కనపరచుటకు ఈ కథను ఆయన చెప్పెను. ఒక మనుష్యునికి వంద గొఱ్ఱెలు కలవు. వాటిలో ఒకదానిని ఆమనుష్యుడు పోగొట్టుకొనగా అది దారి తప్పి వంటరిగా అడవిలోనికి వెళ్ళినది. అప్పుడు ఆమనుష్యుడు మిగిలినవాటిని విడచిపెట్టి, తప్పిపోయిన గొఱ్ఱెను వెదకుటకు వెళ్ళెను. అతడు దానిని కనుగొనినప్పుడు తన స్నేహితులను పిలిచి "మీరు నాతో కూడా సంతోషించండి, తప్పిపోయిన నా గొఱ్ఱె దొరికినది," అని చెప్పెను. అలాగే మారుమనస్సుపొందు ఒక పాపివిషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. మిగిలిన తొంభైతొమ్మిది గొఱ్ఱెలు కూడా తప్పిపోయిన గొఱ్ఱె దొరికినందులకు ఖచ్చితముగా సంతోషించగలవని మనము చెప్పగలము.

ప్రార్థన

ప్రభువా! తప్పిపోయిన నన్ను నీవు వెదకి రక్షించినావు, తిరిగి నీ మందలో నన్ను చేర్చమని వేడుకుంటున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 19:10

"నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని యేసు చెప్పెను."

# బైబిల్ లోని జీవులు

## గొఱ్ఱెలు



గొఱ్ఱెలు ఎంతో నమ్మకమైనవి మరియు మిక్కలి సాధుజంతువులు. అవి ఎంతో బలహీనమైనవి కనుక కాపరులు వాటని జాగ్రత్త కాపు కాయని యెడల అవి ఎంతో సులభముగా గాయపడును మరియు చంపబడును. తప్పిపోయిన గొఱ్ఱె యెడల కాపరి సరైన శ్రద్ధ తీసికొని దానిని కనుగొనక పోయిన యెడల అది చనిపోవును.

యేసు మనలను తన గొఱ్ఱెలనుగా పిలుచుచున్నాడు మరియు ఆయన మనయొక్క కాపరిగా ఉన్నాడు. అయన లేకుండా మనము మన పాపములను బట్టి చనిపోదుమని యేసు ఎరిగి యున్నాడు. ఎప్పుడైనా మనము తప్పిపోయి ఆయనకు దూరముగా తిరుగుచున్నప్పుడు ఆయన మనలను ప్రేమించినాడు గనుక మనలను ఆయన వెదకి కనుగొని రక్షించాలని ప్రేమతో యేసు కోరుచున్నాడు. యేసు మంచి కాపరివలె కష్టపడి పనిచేయుచూ మనలను భద్రముగా ఉంచుచున్నాడు.

లూకా 15:8-10

## పోగొట్టుకున్న నాణెం ఉపమానం

8"ఒక స్త్రీ దగ్గర పది వెండి నాణాలు ఉన్నాయను
కోండి. అందులో ఒక నాణెం పోగొట్టుకొంటే ఆమె
దీపం వెలిగించి యిల్లంతా వూడ్చి అది దొరికే దాకా
జాగ్రత్తగా వెతకదా? 9దొరికిన వెంటనే తన స్నేహి
తుల్ని, ఇరుగు పొరుగు వాళ్ళను పిలిచి 'పోగొట్టు
కున్న నా నాణెం దొరికింది. మనమంతా ఆనందించు
దాం!' అని అంటుంది. 10నేను చెప్పేది ఏమిటంటే
అదే విధంగా ఒక పాపాత్ముడు మారుమనస్సు పొందితే
దేవదూతలు ఆనందిస్తారు" అని అన్నాడు.

Translated by CLCI Bible College - Nidubrolu